ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
సోమవారం 4 ఆగస్టు 2025



అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- సీఐటీయూ నాయకులు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): అగ్రరాజ్యం అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాటంచేస్తున్న క్యూబా దేశానికి ప్రజలు అండగా నిలవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ కోరారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో అదివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూబ్యా దేశ ప్రజలకు అండగా నిలువడంపై సీఐటీయూ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ కోటి 15లక్షల జనాభా కలిగిన ఫైడల్ క్యాస్ట్రో, చేగువేరాలాంటి విప్లవయోధులు సాయుధ పోరాటంతో 1959లో క్యూబా సోషలిస్టు దేశంగా అవతరించిందన్నారు. అప్పటినుంచి అగ్రరాజ్యం అమెరికా క్యూబా దేశంపై ఆర్థిక, వ్యాపారం, వాణిజ్య ఎగుమతి, దిగుమతులు, పెట్టుబడులు మొదలగు అంక్షలు, నిర్బంధాలు ప్రయోగిస్తూ ఇతర దేశాల నుంచి కూడా ఎలాంటి సహాయ సహకారాలు పొందేందుకు వీలులేని పరిస్థితిని సృష్టిస్తోందన్నారు. క్యూబా అతిచిన్న దేశం అయినప్పటికి ప్రపంచంలోనే వైద్యరంగంలో అత్యధిక నిష్పత్తిలో డాక్టర్‌లను కలిగి ఉందన్నారు. అమెరికా ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికి ప్రపంచంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, కరోనాలాంటి మహామ్మారి వచ్చిన సమయంలో అనేక దేశాలకు వైద్యులను పంపి అంతర్జాతీయతను, ప్రజలపై సోషలిస్టుల దేశానికి ఉన్న ప్రేమను చూపించిందన్నారు. క్యూబాకు అండగా నిలిచేందుకు తోచినవిధంగా ఆర్థిక సహకారం అందించాలని కోరారు. సమావేశంలో గురజాల శ్రీధర్, అన్నల్‌దాస్ గణేష్, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్ పాల్గొన్నారు.



పదోన్నతులు.. ఉత్కంఠ..

- మొదలైన ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రక్రియ
- బదిలీల తర్వాతే ఇవ్వాలని హైకోర్టులో కేసు
- రేపు హైకోర్టు విచారణపై ఆసక్తి

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

ఉపాధ్యాయులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పదోన్నతుల ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఈనెల 2 తేదీన ప్రారంభమైన పదోన్నతుల ప్రక్రియ 11వతేదీ వరకు కొనసాగనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపాధ్యా య ఖాళీలు 200 వరకు ఉన్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులను పరిగణనలోకి తీసుకొని పదోన్నతుల జాబితాలో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించనున్నారు. దీనివల్ల రాష్ట్రంలో 3867 మందికి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100 మంది వరకు ప్రమోషన్ల ప్రయోజనం కలుగుతోంది. జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలు ఫైనల్ జాబితాను సిద్ధం చేస్తున్నారు.

● పదోన్నతులకు బ్రేక్ పడుతుందా....

ఉపాధ్యాయ పదోన్నతుల సంబరానికి బ్రేక్ పడుతుందా..? కొనసాగుతుందా..? అనే ఉత్కంఠ ఉపాధ్యాయుల్లో మొదలైంది. బదిలీల తర్వాత పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా పదోన్నతుల షెడ్యూలు విడుదల చేసింది. కొందరు ఉపాధ్యాయులు దీనిపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ కేసును మంగళవారం రోజుకు వాయిదా వేసింది. హైకోర్టు పదోన్నతులు నిలుపుదలకు ఆదేశాలు జారీ చేసి బదిలీలకు ఆదేశాలు ఇస్తే ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు నిరాశ తప్పదని భావిస్తున్నారు. హైకోర్టు నిర్ణయంపై ఉపాధ్యాయుల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలో ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల్లో కొందరు జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లారు. ఇప్పటికీ ఇతర జిల్లాలోనే వారు పని చేస్తున్నారు. సొంత జిల్లాలో ఖాళీలు ఏర్పడడంతో ఇతర జిల్లాల్లో ఉన్నవారు రావాలని భావిస్తున్నారు. పదోన్నతులు ఇస్తే ఇతర జిల్లాలకే పరిమితం కావాల్సి ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. దీంతో హైకోర్టును ఆశ్రయించడంతో మంగళవారానికి వాయిదా పడింది. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయని ఆసక్తి ఉపాధ్యాయులు ఏర్పడింది.

● జిల్లాలో వంద మందికి ప్రమోషన్లు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2493మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్న వారిలో 100మంది వరకు పదోన్నతుల

- మిగతా 8లో

మానేరు రచయితల సంఘం కార్యవర్గం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మానేరు రచయితల సంఘం (మారసం) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మారసం అధ్యక్షుడు టీవీ నారాయణ అధ్యక్షతన సంఘం వ్యవస్థాపకుడు పత్తిపాక మోహన్ సమక్షంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు టీవీ నారాయణ, అధ్యక్షుడు గెంట్యాల భూమేష్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు కందేపి రాణిప్రసాద్, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు చిటికెన కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు బూర దేవానందం, అనితాచరణ్, ప్రధాన కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్, నిర్వాహక కార్యదర్శి జిందం అశోక్, ఆర్థిక కార్యదర్శి ఎలగొండ రవి, సంయుక్తకార్యదర్శులు అల్లె రమేష్, దూడం గణేష్, సంయుక్త కార్యదర్శి ఆంకారపు రవి, యువజన కార్యదర్శి ఆడెపు సౌమ్య, కార్యనిర్వాహక కమిటి సభ్యులు మోతుకుల నారాయణగౌడ్, పోకల సాయికుమార్, కామారపు శ్రీనివాస్, అన్నల్‌దాస్ కరుణాకర్, మోత్కుల భాగ్యలక్ష్మి, సుంక ధరణి, సుమన చక్రవర్తి, గుండెల్లి వంశీ, దేవారాజం, పిట్ల నర్సింహులు,ఆకుల సౌమ్యను ఎన్నుకున్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలుగా గుడిమల్ల శ్రీమతిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మారసం సభ్యులు అభినందించారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

చందుర్తి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందాడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో టీపీటీఎఫ్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎడ్ల కృష్ణ చైతన్య మాట్లాడుతూ కామన్ సీనియారిటీ పద్ధతిలో బీఎడ్, డీఎడ్ చేసిన ఉపాధ్యాయులను పీఎస్ హెచ్‌ఎంల పోస్టులకు పదోన్నతులు కల్పించాలని, వర్క్అడ్జస్ట్‌మెంట్ జీవోను సవరించాలన్నారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు తాటికొండ సంజీవ్ కుమార్, కొత్తూరి శ్రీధర్, కర్ర శ్రీధర్, పాము వెంకట్, నేదూరి సంజీవ్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా వారాల దేవయ్య



నియామక పత్రాన్ని అందుకుంటున్న దేవయ్య

వేములవాడ టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్యదర్శిగా వేములవాడకు చెందిన వారాల దేవయ్యను నియమించినట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తంరావు నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. తన ఎంపికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి..

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్



బీజేపీ జెండా పండుగలో పాల్గొన్న నాయకులు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల మున్సిపాల్టీపై కాషాయం జెండాను ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్ల పనిచేయాలని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని 20వ వార్డు సాయినగర్‌లో అదివారం బీజేపీ పట్టణ కమిటీ అధ్వర్యంలో వార్డు ఇంచార్జ్ చొక్కి శ్రీనివాస్ నేతృత్వంతో బీజేపీ జెండాను పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో జరుగబోయే మున్సిపాల్టీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. సిరిసిల్ల మున్సిపాల్టీని గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ పాలన పేరుతో ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరు బీజేపీ పార్టీని అదరించి వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధి చేశామని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించుకోవడే తప్ప పట్టణంలోని వార్డుల్లో అభివృద్ధి జరుగులేదన్నారు. అంతేకాకుండా సిరిసిల్ల ప్రజలు అర్థిక సంక్షోభంలో ఉన్నారని కనీసం వేయ్యి రూపాయలు పుట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీనర్ అడెపు రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగుల శ్రీనివాస్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేముల వైశాలి, జిల్లా ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి, నాయకులు ఊరగొండ రాజు, వేముల సురేష్, నరేష్, చోప్పదండి అంజన్న, ఇంజ్జపూరి మురళి, చోప్పదండి శ్రీనివాస్, మొగిలి రాజు, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి..

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య

గంభీరావుపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ దొమ్మాట నర్సయ్య పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో పాటు అదనంగా ప్రజా సంక్షేమ పథకాలను ఎన్నో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ వివరించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కావాల్సిన ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు. ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే విధంగా ఫలితాలు ఉండేలా ప్రస్తావించారు.

ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భక్తజన సంద్రంగా రాజన్న క్షేత్రం

- కోడెమొక్కులు, కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు



భక్తులతో సందడిగా మారిన రాజన్న ఆలయ ప్రాంగణం

7

కమ్యూనిటీ భవనానికి రక్షణ కరువు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం



సుందరయ్యనగర్‌లోని కమ్యూనిటీ భవనం

8

చంద్రంపేటలో లోపించిన పారిశుధ్యం

- రోడ్డుపైనే పారుతున్న మురుగునీరు - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



చంద్రంపేటలో రోడ్డు పక్కనే పారుతున్న మురుగునీరు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన చంద్రంపేట గ్రామంలో పారిశుధ్యం లోపించింది. మురుగునీరు రోడ్లపైనే పారుతుండడంతో దుర్గంధంతో పాటు దోమలు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో మురికి కూపంతోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలో ఉన్న చంద్రంపేట గ్రామాన్ని మున్సిపాల్టీలో విలీనంచేసి వార్డుగా మార్పులుచేశారు. అయితే నాటి గ్రామపంచాయతీ హయాంలో ఉన్న సిబ్బందితోనే పనులు చేయిస్తున్నారు. గ్రామం వార్డుగా మారిపోవడంతో చంద్రంపేట మరింతగా అభివృద్ధి చెందింది. నివాసాలు పెరిగిపోయినా మున్సిపల్ అధికారులు సిబ్బందిని నియమించకపోవడంతో పారిశుధ్యం పడకేసింది. దీనికి తోడు వార్డులో సరిగా మురికి కాలువలు లేకపోవడంతో నీరంతా ఇళ్ల మధ్యలో నిండిపోతోంది. మరికొన్ని చోట్ల రోడ్డు పక్కనే ఇళ్ల ముందే పారుతుండడంతో దుర్వాసనలు వెదజల్లుతోంది. అలాగే దోమలు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం చలితీవ్రతకు తోడు దోమలు అధికంగా పెరిగిపోవడంతో ప్రజలు విషజర్వాలతో అల్లాడిపోతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణ కోసం అధికారులు లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఫాగింగ్ మిషన్‌ను మున్సిపల్ కార్యాలయానికి పరిమితం చేశారని, ఎప్పుడు కూడా విలీన గ్రామాల్లో తిప్పలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి చంద్రంపేట వార్డులో పర్యటించి మురికి దుస్థితులను పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకునే చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు..

- వీరగోని శ్రీనివాస్‌గౌడ్, చంద్రంపేట



చంద్రంపేట గ్రామంలో సరైన మురికి కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలుసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రజలందరు ఇబ్బందులు పడుతున్నారు.

నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు - సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నీటి కోసం ప్రజలందరు ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ ఆరోపించారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు నీళ్లు రాని ప్రాంతాలకు ట్యాంకర్‌లతో నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో అదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ సిరిసిల్లలో గత రెండు రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు. నీటి కోసం ప్రజలు తీవ్రమైన ఇబ్బందులతో పాటు స్నానాలు చేయడానికి సైతం నీళ్లు లేకుండాపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రెండు రోజుల నుంచి నల్లాలలో నీళ్లు రాకపోవడంపై మున్సిపల్ అధికారులకు సమాచారం అందిస్తే పైప్‌లైన్ పగిలిపోయిందని అది మరమ్మతులు చేయడానికి మూడు రోజులుపడుతుందని చెబుతున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి ట్యాంకర్‌లతో అన్ని వార్డులల్లో నీటి సరఫరా చేసి ప్రజలకు నీటి కష్టాలను తీర్చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోడం రమణ, నాయకులు నక్క దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ఏఎంసీ చైర్‌పర్సన్ వెల్ములు స్వరూపతిరుపతిరెడ్డి



లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులను అందిస్తున్న స్వరూప

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సిరిసిల్ల వ్యవసాయామార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్ముల స్వరూప తిరుపతిరెడ్డి అన్నారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ గ్రామంలోని వార్డు కార్యాలయం ఎదుట అదివారం 8వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చేన్నమనేని కీర్తికమలాకర్‌రావు ఆధ్వర్యంలో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులతో పాటు కొత్తగా పేర్లు నమోదు చేసుకున్న ప్రొసీడింగ్‌లను ఏఎంసీ చైర్‌పర్సన్ స్వరూప లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్వరూప మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలను గుర్తించలేదన్నారు. పదేళ్ల రేషన్ కార్డులను అందిస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదలందరికి రేషన్ కార్డులను అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలందరికి రేషన్‌కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డులను జత చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు రానీవారు డీలర్ల వద్ద తమ పేర్లను మరోసారి నమోదు చేసుకోవాలని ఎవరు కూడా నిరాశ పడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు మంగ ప్రశాంత్ మాజీ సర్పంచ్ రాకం రమేష్, నాయకులు గుగ్గిళ్ల తిరుపతిగౌడ్, సల్లూరి సంతోష్‌గౌడ్, సల్లూరి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థల బంద్

వేములవాడ టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న ఆరు స్కూళ్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, దీనికి నిరసనగా ప్రభుత్వ అనుమతులు కలిగిన పాఠశాలల నిర్వాహకులు సోమవారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని స్కూళ్లతో విద్యా ర్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని ప్రభుత్వ అనుమతి కలిగిన ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు పేర్కొన్నాయి.

రహదారి మరమ్మతుకు మోక్షమెప్పుడు..?



వంతెన వద్ద కోతకు గురైన రహదారి



వంతెన రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న వాగుపై నిర్మించిన వంతెనకు అనుకుని రహదారి గత యేడాది కురిసిన భారీ వర్షాలకు ఓ వైపు కోతకు గురైంది. వంతెన వద్ద ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదభరింగా మారాయి. ఎల్లారెడ్డిపేట నుంచి వీర్నపల్లి మండలానికి ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. వంతెనకు ఓ వైపు కోతకు గురవడం, గుంతలు పడడం వల్ల తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి ఆ రహదారి గుండా ప్రయాణిస్తున్న అధికారులు మాత్రం కోతకు గురైన ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో చీకటి పూట కోతకు గురైన రహదారి దగ్గరకు వచ్చేంత వరకు కనిపించడం లేదని పేర్కొంటున్నారు. యేడాది కాలంగా రాకపోకలు సాగించేందుకు ప్రాణాలను అర చేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి దాపురిస్తోందని వాపోతున్నారు. ప్రాణాలు పోతే.. బాధ్యులెవరనీ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకుని మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

- వరద కాలువపై రైతుల ఆశలు
- కథలాపూర్ మండలంలో రెండు వేల ఎకరాల్లో సాగు

సాగు నీరు అందేనా..?

కథలాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వరద కాలువపై ఆధారపడి పంటలు వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వానలు లేకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. కథలాపూర్ మండలంలో పెగ్గెర్ల, ఊట్‌పల్లి, భూషణరావుపేట, కథలాపూర్, చింతకుంట, దుంపెట, తక్కళ్లపల్లి, దూలూరు, బొమ్మెన గ్రామాలకు వరద కాలువ వర ప్రదాయినిగా ఉంది. ఈ కాలువపై ఆధారపడి సుమారు రెండు వేల ఎకరాల్లో పంటలు సాగు చేసుకున్నారు. వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతుండడంతో దిక్కు తోచని స్థితి దాపురించింది. కాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు అధైర్య పడవద్దని అనుకున్న మేర నీరు రాగానే అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.


ఎండిపోయిన వరద కాలువ

• రైతుల రాస్తారోకో

వరద కాలువలో పూర్తిగా నీరు ఎండిపోవడంతో పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని రైతులు నీటి విడుదల కోసం ఇటీవల కథలాపూర్ మండల కేంద్రంలో పార్టీలకతీతంగా రాస్తారోకో నిర్వహించారు. కోరుట్ల ఆర్డీవోతో హామీతో ఆందోళన విరమించారు. రివర్స్ పంపింగ్ చేయాలని రైతులు డిమాండ్ చేస్తుండగా నీటి నిల్వలు లేకపోవడంతో ప్రశ్నార్థకంగా మారింది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి పంపింగ్ చేసేంత నీరు అందుబాటులో లేదని అధికార యంత్రాంగం స్పష్టం చేసిన క్రమంలో రైతులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో వైపు పైభాగంలో ఉన్న ఎస్సారెస్పీలో కేవలం 40 టీఎంసీల నీరే ఉండగా వరద కాలువకు విడుదలకు అవకాశం లేదని అధికారులు పేర్కొంటున్నారు. అయితే వరద కాలువ గేట్ల వద్దకు నీరు వచ్చి చేరుతున్నందున కొన్ని రోజులు విడుదల చేస్తే పంటలకు మేలు చేకూరుతుందని రైతులు అంటున్నారు.


కథలాపూర్ మండలంలో వేసిన నాట్లు

నాలుగు ఎకరాలు ఎండిపోయింది

- చిట్యాల శ్రీనివాస్, రైతు కథలాపూర్



వరద కాలువపై ఆధారపడి నాలుగు ఎకరాల భూమి సాగు చేసుకున్నా. ప్రతీ ఏటా వరద కాలువలో నీరు పుష్కలంగా ఉంటుందనే ఆశతో పంటలు సాగు చేశా. మరో రెండు రోజులు ఎండలు కాస్తే పంటలు పూర్తిగా ఎండిపోతాయి. వరద కాలువకు ఏర్పాటు చేసుకున్న మోటర్ ఇప్పటికే రెండుసార్లు కాలిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే పంటలు ఎండిపోయి భారీ నష్టం జరుగుతుంది.

కొన్ని రోజులు నీరు విడుదల చేయాలి

- మామిడి అంజయ్య, కౌలు రైతు



ప్రస్తుతం ఎస్సారెస్పీలోకి మహారాష్ట్ర నుంచి భారీ వరద వస్తున్న నేపథ్యంలో వరద కాలువకు కొన్ని రోజులు నీరు విడుదల చేస్తే పంటలు కొంత మేర కాపాడుకునే పరిస్థితి ఉంటుంది. ఐదు ఎకరాలు కౌలుకు చేసుకుంటున్నా. నీరు విడుదల చేయకపోతే నష్టం తప్పేలా లేదు. మోటర్లకు నీరు అందడం లేదు. వరద నీటి కోసం ఆశగా చూస్తున్నాం.

భార్య మందలించిందని యువకుడి ఆత్మహత్య


నరేష్(ఫైల్)

ఎలిగేడు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తీగల నరేష్(32) అనే యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు. నరేష్ గత కొన్నేళ్లుగా మద్యానికి బానిసగా మారాడు. ఈ నెల 2న సాయంత్రం మద్యం తాగి వచ్చాడు. భార్య మందలించడంతో మనస్తాపానికి గురైన నరేష్ అర్ధరాత్రి గడ్డి మందు తాగి మామకు తెలిపాడు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆదివారం భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య మమతతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడు నరేష్ కళ్లను సదాశయ ఫౌండేషన్‌కు కుటుంబ సభ్యులు దానం చేశారు. ఇద్దరు అంధులకు చూపు అందించడంపై ఆ కుటుంబాన్ని పలువురు అభినందించారు.

బావిలో దూకి వృద్ధురాలు..

చొప్పదండి (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిట్యాలపల్లికి చెందిన రాపెల్లి అనసూయ(65) శనివారం రాత్రి వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. అనసూయ నాలుగు సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం ఉదయం అనసూయ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అనసూయ కుమారుడు రాపెల్లి అనిల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం

ఓదెల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుర్తి మూల మలుపు వద్ద రెండు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గూడెంకు చెందిన మామిడి సంపత్ ఆదివారం తన చిన్ననాన్న ప్రథమ వర్ధంతికి హాజరై గూడెం నుంచి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇందుర్తి నీటి ట్యాంకు మూల మలుపు వద్ద వీణవంకకు చెందిన మరో వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళుతుండగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా గూడెంకు చెందిన మామిడి సంపత్‌కు తలకు తీవ్రగాయాలై విషమంగా ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వీరిద్దరినీ జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

హోటల్స్, చికెన్ సెంటర్లపై అధికారుల దాడులు


చికెన్ సెంటర్ యజమానికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు రెస్టారెంట్లు, చికెన్, టిఫిన్ సెంటర్లపై ఆదివారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న పలు రెస్టారెంట్‌లు, చికెన్, టిఫిన్ సెంటర్ల యజమానులకు రూ. 13,500 జరిమానా విధించారు. భారీగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని నోటీసులను అందించారు. వినియోగదారులకు బట్ట సంచులు తెచ్చుకునే విధంగా యజమానులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రభుత్వాలు నిషేధించాయని వాటిని వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాలలో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. లేకుంటే జరమానాలు విధిస్తామని తెలిపారు. ప్రతీ దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలే అశోక్, రికార్డు అసిస్టెంట్ జగదీశ్వర్, వార్డు అధికారులు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది రమేష్, హేమంత్, జవానులు రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో యువకుడి వీరంగం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తాను పెంచుకుంటున్న కుక్కలను ఎందుకు చంపుతున్నావని ప్రశ్నించిన పాపానికి యువకుడు కిరణ్ ఇంటిలోకి చొరబడి తండ్రికూతుళ్లపై దాడిచేసి వీరంగం సృష్టించిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. గ్రామంలోని వేణు తన ఇంటిలో కుక్కలను పెంచుకుంటున్నాడు. ఈక్రమంలో అదే గ్రామానికి చెందిన కిరణ్ శునకాలను చంపేస్తున్నాడు. దాంతో తన కుక్కలను ఎందుకు చంపేస్తున్నామని వేణు నిలదీశాడు. మద్యం మత్తులో ఉన్న కిరణ్ అసభ్య పదజాలంతో దూషిస్తూ వేణు, అతడి కూతురు తనయపై దాడికి చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితుడు వేణు ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

మహిళను కాపాడిన హోంగార్డు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యకు యత్నించిన మహిళను హోంగార్డు రక్షించారు. గన్నేరువరం మండలం చీమలకుంట పల్లికి చెందిన మమ్ముత్ ఫౌజియా(25) కుటుంబ సమస్యల కారణంగా కరీంనగర్ లోయర్ మానేరు డ్యాంలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించింది. లేక్ ఔట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎంఏ హఫీజ్ బేగ్ వెంటనే అప్రమత్తమై ఆమె సముదాయించారు. సురక్షితంగా లేక పోలీస్ ఔట్ పోస్టుకు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు చేరుకున్న తర్వాత వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్‌లో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళను కాపాడిన హోంగార్డు ధైర్యసాహసాలను ఉన్నతాధికారులు అభినందించారు.

బీసీ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా విస్తరిస్తాం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు - ఓబీసీ 10వ మహాసభ వాల్‌పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : బీసీ ఉద్యమాన్ని భారత దేశ వ్యాప్తంగా విస్తరిస్తాం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ నెల 7న గోవాలో జరిగే ఓబీసీ 10వ మహాసభ వాల్‌పోస్టర్, కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ జనాభలో మేమెంతో అన్ని రంగాలలో మాకు అంతా వాటాను ఇవ్వాల్సిందేనని అన్నారు. 1990 ఆగస్టు 7న నాటి ప్రధాన మంత్రి వీపీ సింగ్ మొదటి సారిగా మండల కమీషన్ సిఫార్సులు అమలు చేస్తున్నట్లు ప్రకటించారని అప్పటి నుండి బీసీలంతా ఆగస్టు 7న మండల్ డేగా బావిస్తున్నారని అందుకే ఆగస్టు 7న ఓబీసీ మహాసభను గోవాలో నిర్వహిస్తున్నామన్నారు. బీసీల ఉద్యమాల వల్లే తెలంగాణలో కులగణన జరిగిందని దీంతో జాతీయస్థాయిలో కూడా జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులు డిల్లీలోని రాష్ట్ర పతి భవనంలో మూలుగుతున్నాయని వాటిని సాధించుకునే వారకు జాతీయ స్థాయి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక శాఖ కేంద్ర బడ్జెట్‌లో బీసీల ధామాషా ప్రకారం నిధులు కేటాయించాలని బీసీ రిజర్వేషన్లు పెంచాలని చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ల కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ల రిజర్వేషన్లు కల్పించాలని బీసీ క్రిమిలేయర్ ఎత్తివేయాలని అన్నారు. దేశ వ్యాప్త బీసీ ఉద్యమంలో బీసీలంతా భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్‌యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్‌రెడ్డి, బీసీ సేవా జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీన్, నాయకులు బోయిన శ్రీనివాస్, బచ్చు ప్రసాద్, దుబాల కొండయ్య, తడుక విఠల్, కోడం రవీందర్, అర్భనపెల్లి శ్రీనివాస్, బూర అంజనేయులు, ఇల్లంతకుంట తిరుపతి, కంచర్ల రాజు, కందుకూరి రామాగౌడ్, సామల శ్రీనివాస్, రాపెల్లి సురేష్ పాల్గొన్నారు.

కొడుకు చేతిలో కత్తిపోట్లకు గురైన తండ్రి మృతి

- ఇద్దరు నిందితులపై కేసు నమోదు



రాయికల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని మత్తడివాడలో కొడుకు చేతిలో కత్తిపోట్లకు గురైన చిట్యాల లక్ష్మీనర్సయ్య(58) అనే వ్యక్తి ఆదివారం మృతిచెందాడు. లక్ష్మీనర్సయ్యను అతడి కుమారుడు రాజేందర్ గత నెల 29న రాత్రి కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన లక్ష్మీనర్సయ్య వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని రాయికల్ ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. లక్ష్మీనర్సయ్య తనకున్న 10 గుంటల భూమి ని విక్రయించేందుకు ప్రయత్నించాడు. తమ కు తెలియకుండా భూమిని ఎలా అమ్ముతావంటూ కుమారుడు రాజేందర్ తన స్నేహితుడైన అస్లాం సహకారంతో తండ్రిపై కత్తితో దాడి చేయగా ఎనిమిది చోట్ల గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుడిని జగిత్యాలకు అనంతరం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి కి తరలించి చికిత్స అందజేస్తుండగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులు రాజేందర్, అస్లామ్‌లను రిమాండ్ చేయగా తాజాగా హత్య కేసు నమోదు చేయను న్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

పాత కక్షలతో వృద్ధుడి హత్య

మల్లాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంపల్లి గ్రామంలో పాత కక్షలతో సకినపల్లి కాసీం(62) అనే వ్యక్తిని శనివారం హత్య చేశారు. ఆదివారం మల్లాపూర్ ఎస్సై రాజు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం వెంపల్లి గ్రామానికి చెందిన సకినపల్లి కాసీం కొడుకులతో కుల వృత్తి, వ్యవసాయం చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. పది సంవత్సరాల క్రితం కాసీం భార్య మృతి చెందడంతో ఇద్దరు కుమారులతో కలిసి ఉంటున్నాడు. కాసీం ఇంటి పక్కన గల నాలుగు గుంటల భూమి నానం చిన్నహన్మండ్లు, నానం రాకేష్‌లకు విక్రయించాడు. ఇంటి వద్ద గల బాత్‌రూం గురించి గొడవలు జరిగి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో నానం చిన్నహన్మండ్లు, నానం రాకేష్‌లు కాసీంపై కోపం పెంచుకున్నారు. శనివారం రాత్రి గ్రామంలోని పెద్ద కుమారుడి ఇంటి వద్ద భోజనం చేసి చిన్న కుమారుడి వద్దకు వెళ్తుండగా కాసీంను ఆపి నానం చిన్నహన్మండ్లు, నానం రాకేష్‌లు కట్టెలతో దాడిచేశారు. దీంతో తీవ్ర గాయాలతో కాసీం అక్కడికక్కడే మృతి చెందాడు. నిందితులు ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయారు. మెట్‌పల్లి సీఐ అనిల్, ఎస్సైలు రాజు, కిరణ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పాత కక్షలతోనే హత్య చేసారని కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో పతకాలు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభను కనబరిచి పతకాలను సాధించారు. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు బంగారు, రజిత పతకాలను సాధించారు. వివిధ వయస్సు విభాగాలలో ఎం లక్ష్మి 1500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 3000 మీటర్ల వాక్(నడక)లో రజిత పతకం సాధించింది. లావాణ్య 1500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 3000 మీటర్ల వాక్‌లో రజిత పతకం సాధించింది. సుల్తానా 1500 మీటర్ల పరుగు పెందెంలో బంగారు పతకం, 3000 మీటర్ల వాక్‌లో రజిత పతకాన్ని సాధించింది. పురుషుల విభాగం వివిధ వయస్సులో జెట్టి మహేందర్ లాంగ్ జెంప్‌లో బంగారు పతకం, 400 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించాడు. అశోక్ 3000 మీటర్ల వాక్‌లో బంగార పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించాడు. రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలను సాధించిన క్రీడాకారులను జిల్లా అసోసియేషన్ సభ్యులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.


పతకాలతో జిల్లా క్రీడాకారులు

రసాభాసగా అర్బన్ బ్యాంక్ సమావేశం

- కోర్టు ఉత్తర్వులతో గత పాలకవర్గం 15 మంది సభ్యత్వం రద్దు - చైర్మన్ ప్రకటనపై పలువురు సభ్యుల నిలదీత

కరీంనగర్ టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సహకర అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి అధ్యక్షతన కరీంనగర్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. 2007 నుంచి 2017 వరకు ఉన్న పాలకవర్గం అవకతవకలకు పాల్పడినట్లు కోర్టు ఉత్తర్వులు జారీ చేసినందున వారి సభ్యత్వాలను రద్దు చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా సభలో గందరగోళం నెలకొంది. విచారణ జరపకుండా, సభ్యుల సంజాయిషీ తీసుకోకుండా సభ్యత్వాలు ఎలా రద్దు చేస్తారంటూ మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు ఎజెండాలో అంశాన్ని ఎందుకు చేర్చలేదంటూ న్యాయవాది గోపాలకృష్ణ, సీనియర్ సభ్యుడు కళ్యాడపు ఆగయ్య ప్రశ్నించారు. దీంతో కొద్దిసేపు ప్రస్తుత పాలకవర్గ సభ్యులకు, గత పాలకవర్గ సభ్యులకు మధ్య కొద్దిపాటి వాగ్వాదం జరిగింది. కోరం లేదనే కారణంతో ఇటీవల జరిగిన సమావేశాన్ని వాయిదా వేశారని, ఇప్పుడు కూడా కోరం లేదని వాయిదా వేయకుండా ఎందుకు తీర్మానం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి మాట్లాడుతూ 2007నుంచి జరిగిన ఓటరు జాబితా ట్యాంపరింగ్‌తోపాటు పలు అవకతవకలపై విచారణ జరిపిన అధికారుల నివేదిక ఆధారంగానే కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు, కోర్టు తీర్పు మేరకు బ్యాంకు ప్రయోజనాల దృష్ట్యా సభ్యత్వాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బ్యాంక్ నిబంధనల మేరకు శాఖలకు పది కిలోమీటర్ల పరిధిలోపు మాత్రమే సభ్యత్వాలు ఇవ్వడంతోపాటు లావాదేవిలు జరపనున్నట్లు తెలిపారు. బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

● ఇద్దరూ ఒకే పార్టీ



ప్రస్తుత చైర్మన్, మాజీ చైర్మన్ ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగడం విశేషం. పదవుల కోసం ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించడం చర్చనీయాంశమైంది.

● సభ్యత్వాల రద్దు వివరాలు

సభ్యత్వాలు రద్దు అయిన వారిలో కర్ర రాజశేఖర్, ఎండీ షమియుద్దీన్, ఇ. లక్ష్మణ్ రాజు, వరాల జ్యోతి, దేశ వీరాద్రి, అనురాసు కుమార్, కె.రవి, సరిల్ల ప్రసాద్, వజీర్ అహ్మద్, తాటికొండ భాస్కర్, బాశెట్టి కిషన్, బొమ్మరాతి సాయికృష్ణ, దునిగంటి సంపత్, తాడ వీరారెడ్డి, ముద్దసాని క్రాంతి, సభ్యులు ఉన్నారు.

● న్యాయపోరాటం చేస్తాం

తప్పుడు ఆరోపణలతో సభ్యాత్వాలను రద్దు చేయడంపై న్యాయ పోరాటం చేస్తామని మాజీ చైర్మన్ రాజశేఖర్ అన్నారు. విచారణ లేకుండా, అంశాన్ని ఎజెండాలో చేర్చకుండా చైర్మన్, అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. న్యాయం తమవైపే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.



అర్బన్ బ్యాంకు మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, సమస్యలపై నిలదీస్తున్న మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, సభ్యులు

వ్యవసాయ బావుల వద్ద పెరుగుతున్న దొంగతనాలు

ఇల్లంతకుంట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : రైతుల వ్యవసాయ బావుల వద్ద దొంగతనాలు పెరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెద్ద లింగాపూర్, దాచారం, సిరికొండ తదితర గ్రామాల్లోని వ్యవసాయ బావుల వద్ద మోటార్లు, స్టాటర్లు, విద్యుత్ వైర్ల అపహరణ వరుసగా జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కేతిరెడ్డి నవీన్‌రెడ్డిల వ్యవసాయ బావుల వద్ద అపహరణ జరుగగా రెండు రోజుల క్రితం మాతిరెడ్డి కిషన్‌రెడ్డి, దాచారం గ్రామానికి చెందిన కొమ్ముల ప్రశాంత్, నర్సయ్యలకు చెందిన విద్యుత్ ఉపకరణాలు అపహరణకు గురయ్యాయి. రైతులు రాత్రివేళ ఇండ్లకు వస్తుండటాన్ని అదునుగా తీసుకుంటున్న దొంగలు అపహరణకు పాల్పడుతున్నారు. పోలీసులు గట్టి నిఘా చర్యలు చేపట్టి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుచున్నారు. వరుసగా జరుగుతున్న దొంగతనాలపై ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతు పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేస్తామని, రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


గుర్తుతెలియని వ్యక్తి మృతతదేహం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని మానేరు జలాశయంలో గుర్తుతెలియని వ్యక్తి(55) మృతదేహం లభ్యమైంది. ఆదివారం ఉదయం జలాశయంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. కొత్తపల్లి పోలీసులకు సమాచారాన్ని అందించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యూరీ గదిలో భద్రపరిచినట్లు, గుర్తించిన వారు కొత్తపల్లి స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడిచేసి నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి పేకాటరాయుళ్లతో పాటు రూ.4,350 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు

తంగళ్ళపల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్రచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బద్దెనపల్లి గ్రామానికి చెందిన ఎండీ సమీర్, తంగళ్లపల్లి రాజేష్ మండల కేంద్రం శివారులో గంజాయి అమ్ముతుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. వారి నుంచి 120 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత


సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నేరెల్లకు చెందిన విజయ్‌కుమార్ మార్చి 19న సెల్‌ఫోన్‌ను తీగలగుట్టపల్లిలో పోగొట్టుకున్నాడు. వెంటనే కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సెల్‌ఫోన్‌ను యజమాని విజయ్‌కుమార్‌కు కరీంనగర్ రూరల్ సీఐ అప్పగించారు.

ప్రశాంతంగా నీట్-పీజీ అర్హత పరీక్ష



తిమ్మాపూర్‌లోని వాగేశ్వరి పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

తిమ్మాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ) కోర్సుల ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్-పీజీ 2025 పరీక్ష కరీంనగర్ జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 200 మంది, జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో 80 మంది, ఐయాన్ డి జిటల్ జోన్‌లో 690 మంది, వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 200 మంది, కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో 125 మంది, వివేకనంద డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో రెండు పరీక్ష కేంద్రల్లో కలిపి 250 మంది, హుజురాబాద్‌లోని కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో 200 మంది మొత్తం 1745 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు రావల్సి ఉంది. శ్రీచైతన్యలో 176 మంది, జ్యోతిష్మతిలో 66, ఐయాన్ డిజిటల్ జోన్‌లో 600, వాగేశ్వరి పరీక్ష కేంద్రాంలో 173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంట ల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒకే సెషన్‌లో పరీక్ష జరిగింది. పరీక్ష సమయానికి రెండు గంటల ముందే ఏడు గంటల నుం చి 8.30 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

రామగిరి (ఆంధ్రజ్యోతి): మండంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షా కేంద్రలో 99 మంది అభ్యర్థులకు గానూ 87 మంది హాజరు కాగా 12 మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన సిబ్బంది పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద

-ప్రాజెక్టులోకి 8,175 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం వరద నీరు రావడం కొనసాగింది. డ్యామ్‌లోకి 8,175 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వాటర్ వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 39.707 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 774 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 30.211 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి వివిధ అవసరాల నిమిత్తం 3.551 టీఎంసీల నీరును వ్యయం చేశారు.

ఆలయం లేని దేవుడు.. ఆది వరాహుడు

- భక్తుల కోరిన కోర్కేలు తీర్చే స్వామి
- యేటా పెరుగుతున్న స్వామి విగ్రహం
- ఈనెల 5 నుంచి 7 వరకు జయంత్యుత్సవాలు

కమాన్‌పూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆలయం లేని దేవుడి ఆరుబయట ఉంటూ అందరికీ దర్శనమి స్తున్నాడు కమాన్‌పూర్‌లోని ఆదివరాహ స్వామి. అంతే కాకుండా మొదట రాతిపై మూషిక రూపంలో ఉన్న స్వామి యేటా పెరుగుతూ ప్రస్తుతం వరాహ రూపంలో దర్శనమిస్తున్నాడు. ఈనెల 5 నుంచి 7 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరం గ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయం విశిష్టతలపై కథనం.

కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల కొంగు బంగా రంగా నిలుస్తోంది కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి. సుమారు 600 ఏళ్ల క్రితం ఒక రుషి తపస్సుకు మెచ్చి శ్రీహరి ప్రత్యక్షమయ్యాడు. రుషి కోరిక మేరకు ఆదివరాహస్వామి రూపంలో వెలిసి భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నారు. మొదట మూషికం మాదిరిగా చిన్నగా వెలసిన స్వామి రాతి విగ్రహం యేటా పెరుగుతుండటం ఇక్కడి ప్రత్యే కత. తిరుమల శ్రీవారి ఆలయం పక్కన ఆదివరాహ స్వామి ఆలయం ఉండగా మరో ఆలయం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఉంది. కలియుగంలో స్వామి వారు లక్ష్మీదేవిని వెతుకుతూ వస్తున్న క్రమంలో ఆదివరాహుడు ఆశ్రయం కల్పించాడని, అప్పుడు



కమాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ద్వారం

తిరుమల తిరుపతి దేవస్థానానికి దర్శనానికి వచ్చే భక్తులు మొదట ఆదివరాహ స్వామిని దర్శించు కోవాలని వరం ఇచ్చినట్లుగా ఇతిహాసాలు చెబుతు న్నాయి.

గతంలో ఒక భక్తుడు ఇక్కడ కోరిన కోరిక నెర వేరడంతో ఆలయ నిర్మాణానికి పూనుకున్నాడట. అప్పుడు స్వామి భక్తుడికి కలలో కనిపించి తనకు ఆల యం నిర్మించవద్దని, ఆరు బయటనే ఉంటూ భక్తుల కోరికలు తీరుస్తానని చెప్పినట్లుగా పూర్వీకులు పేర్కొ న్నారు. స్వామి వారు ఇక్కడ ఆరు బయటే ఉండి యేటా పెరుగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తు న్నారు. అలాగే ఇక్కడి ఆలయ ప్రాంగణంలో బండ రాతిపై స్వామి వారి పాదాలు కూడా దర్శనమిస్తాయి.

ఏ సమస్యలు ఉన్నవారైనా ముడుపు కడితే వారి బాధలు తొలగిపోయి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఉంటాడని భక్తుల నమ్మకం. ఇక్కడికి ముఖ్యంగా భూ వివాదాల్లో చిక్కుకున్న వారు, అనారోగ్య సమస్యలున్న వారితోపాటు రాజకీయ నాయకులు, ఇతర రాష్ట్రాల ప్రజలు వస్తుంటారు. కోరికలు నెరవేరిన వారు భక్తుల సహకారాలతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

● **ఆలయానికి మార్గం...**

ఆదివరాహస్వామిని దర్శించుకోవాలంటే కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి నుంచి బస్సులు, రైళ్ల మార్గం కూడా అందుబాటులో ఉన్నది. కరీంనగర్ నుంచి పెద్దపల్లి మీదుగా కమాన్‌పూర్ మండలానికి నేరుగా బస్సు సౌకర్యం కూడా ఉంది. అలాగే గోదావరిఖని నుంచి ధైటింక్లయిన్ కాలనీ మీదుగా కూడా బస్సులు, ఆటోల ద్వారా ఆలయానికి చేరుకునే అవకాశం ఉన్నది.



ఆదివరాహస్వామి ఆలయం, (ఇన్‌సెట్‌లో) ఆది వరాహుడు

5 నుంచి 7 వరకు జయంత్యుత్సవాలు

-వరప్రసాదాచార్యులు, ఆలయ ప్రధానాచార్యులు



ఆదివరాహ స్వామి ఆలయంలో నాలుగు నెలలుగా భక్తుల కోరిక మేరకు ప్రతీ మాసం కల్యాణం నిర్వ హించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. అలాగే ప్రతీ ఉగాదితోపాటు శ్రావణ మాసంలో స్వామి వారి జయంత్యుత్సవాలు జరుగుతాయి. కాగా ఈ నెల 5 నుంచి 7 వరకు జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం

- కొసన కాంతారెడ్డి, ఆలయ ఈవో



ప్రతీ శ్రావణ మాసంలో ఆదివరాహ స్వామి జయంత్యుత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిసాం. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశాం. ఇతర జిల్లాల నుంచి భక్తులు స్వామి వారి దర్శనానికి పెద్ద సంఖ్యలో వస్తారు.

సినారె పురస్కారం అందుకున్న తెలుగు అధ్యాపకుడు



డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు పురస్కారం అందజేస్తున్న అతిథులు

జగిత్యాల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మహాకవి సి నారాయణరెడ్డి (సినారె) సాహితీ పురస్కారాన్ని జగిత్యాలకు ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన తెలుగు అధ్యాపకుడు డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ భాషా సాంస్కృ తిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో తెలుగు అధ్యాపకుడు, కవి, విమర్శ కులు డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్‌కు సినారే సాహితీ పురస్కారం అందజేశారు. తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, బైస దేవదాసు అతిథులుగా హాజరయ్యారు. ప్రమోద్ కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

కేసీఆర్, అధికారుల ఆస్తులు జప్తు చేయాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు న్న అధికారుల ఆస్తులను జప్తు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశా రు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాల యంలో ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, మహిళ జిల్లా అధ్యక్షురాలు లలిత, ఎల్లయ్య, గందె కొమురయ్య, అశోక్, శ్రీనివాస్, కవిత, మల్లేశం పాల్గొన్నారు.

మల్లన్న క్షేత్రంలో భక్తుల పూజలు



పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు

ఓదెల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి క్షేత్రంలో శ్రావణ ఆదివారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి మొక్కులను సమర్పిం చారు. అలాగే శ్రావణ ఆదివారం కావడం తో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధి కంగా తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.

రైతుల ముందస్తు అరెస్టు

రామడుగు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రామడుగు బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులను ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రామడుగు వాగుపై బ్రిడ్జి నిర్మించుటకు ఏడు సంవత్సరాల క్రితం నలుగురు రైతుల నుంచి భూము లను అధికారులు సేకరించారు. పరిహారం ఇప్పటి వరకు రాకపోవడంతో రైతులు ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారుల చుట్టూ తిరి గారు. అలగే ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రస్తుతం రామడుగు మండలానికి మంత్రు లు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి వచ్చారు. దీంతో రైతు లు ఆందోళన కార్యక్రమాలు చేస్తారేమోన ని అనుమానంతో వారిని ముందస్తు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. రైతులు తాము నాలుగేళ్లగా పరిహారం అందుకోడం కోసం ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నా మని, తమను దొంగలను అరెస్టు చేసినట్లు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వంతెన కోసం భూములు ఇస్తే శిక్ష తప్పదా అని వారు వాపోతున్నారు.

కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- ఆలయ కమిటీకి అభినందన





మంత్రి అడ్లూరికి పూర్ణ కుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌ను అభినందిస్తున్న మంత్రి

వెల్గటూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటిలింగాలలో గల పార్వతీ కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఆదివారం పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పూదరి రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్, బుద్దె రవి, రాపాక రాయకోటి, గొనె రాజిరెడ్డి, దేవి లావణ్య, మెరుగు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శాతవాహనుల తొలి రాజధానిగా ఖ్యాతికెక్కిన కోటిలింగాలలో కొలువైన కోటేశ్వర స్వామి దేవాలయానికి చైర్మన్‌గా, కమిటీ సభ్యులుగా నియామకం కావడం పూర్వ జన్మ సుకృతంగా భావించి ఆలయ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, కోసం అను నిత్యం కష్ట పడుతూ భక్తులకు ఇబ్బంది కలగ కుండా చూస్తానని అన్నారు. తనకు అవకాశం కల్పించిన మంత్రికి, సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలందర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్లు మద్దుల గోపాల్ రెడ్డి, రాంమోహన్ రావు, వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి, మెరుగు మురళి పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న మంత్రి

మండలం లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి వారిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మలు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు స్వామి వారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారంతోనే అసలైన తెలంగాణ

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం రావడమే అసలైన తెలంగాణ అని బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. ఆదివారం నగరంలో జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పు డు వచ్చిన తెలంగాణ వెలమ-రెడ్డి వర్గాలకు సంబంధించిన రాష్ట్రమన్నారు. నాడు తెలంగాణ జేఏసీ రెడ్డి-వెలమలకు రాజ్యాధికారం అప్పచెప్పితే, నేటి బహుజన జేఏసీ మాత్రం అణగారిన కులాలకు అధికా రం అప్పచెబుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం భారీ యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. తెలంగాణలోని అణగారిన వర్గాల రాజ్యాంగ హక్కుల కోసం లక్ష కిలోమీటర్ల మా భూమి, రథయాత్ర ప్రారంభమైందని, త్వరలోనే ఈ యాత్ర కరీంనగర్‌కు చేరుకుంటుందని తెలిపా రు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గత ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు బీజేపీ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చేసిందేమీ లేదన్నారు. బహుజన సమాజాన్ని, బహుజనవాదాన్ని అణగదొక్కడమే వారి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు రామేంద్ర, విదోద్, సభ్యులు శ్రీకాంత్, రాము, కార్తిక్, ఏకలవ్య, బీసీ సంఘాల నాయకులు, రణధీర్‌సింగ్, నరేష్, మనోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విశారదన్ మహారాజ్

నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ



లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ధర్మపురి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసిం హస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణ మాస భక్తుల రద్దీ పెరిగింది. అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఆలయ వే ద పండితుల మంత్రోచ్చరణల మధ్య అర్చకులు స్వామి వారలకు పంచోపనిషత్తులతో ప్రత్యేక అభిషేకం, సప్త హారతులు, నివేదన, నీరా జన, మంత్రపుష్పాలు జరిపారు. ఆలయం పక్షాన ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్మకర్తలు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. కార్యక్ర మంలో ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచార్య, నంబి నరసింహమూర్తి, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

● **దేవాదాయ అడిషనల్ కమిషనర్ దంపతుల పూజలు**



కూరాకుల జ్యోతి దంపతులకు స్వామి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్

ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కూరాకుల జ్యోతి దంపతులు ఆదివారం సందర్శించారు. ఆలయం వద్ద వారికి వేదపండి తులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి సన్నిధిలో నిర్వహించిన అభిషేకంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి ఘనంగా సత్కరించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి యుగేందర్

చిగురుమామిడి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగులకు వెంటనే జీవనో పాధి కల్పించి ఆదుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్ల యుగేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో ఏఐవైఎఫ్ మండల స్థాయి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థాయి చదువులు చదివి సరైన ఉపాధి లేక అనేక మంది నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను తప్పుదారి పట్టించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని విమర్శించారు. కార్యక్రమంలో పైడిపల్లి శశి, చెంచల రవి, మహేశ్, రాకం శ్యామ్, హరీష్, నవీన్, వెంకట్, కార్తిక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుగేందర్

భక్తజన సంద్రంగా రాజన్న క్షేత్రం

- స్వామివారి దర్శనానికి గంటల తరబడి నిరీక్షణ
- కోడెమొక్కులు, కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు







రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు, కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు, విక్రయ కేంద్రంలో లడ్డూలను పరిశీలిస్తున్న ఈవో రాధాబాయి

వేములవాడ కల్చరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజే శ్వర స్వామివారి శైవక్షేత్రం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. రాష్ట్రం నలు మూలలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి తరలివ చ్చిన భక్తులతో ఆలయ ఆవరణతో పాటుగా ప్రాంగణం రద్దీగా కనబడింది. శ్రావణమాసం ఆదివారం సంద ర్భంగా భక్తులు ఉదయాన్నే ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించారు. కల్యాణకట్టలో తలనీ లాలు సమర్పించుకున్నారు. కోడెమొక్కు చెల్లించుకు నేందుకు భక్తులు మూడు గంటలపాటు క్యూలైన్‌లో వేచిఉన్నారు. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా భక్తులు ఆలయంలోకి చేరకున్నారు. రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని రాజరాజేశ్వరీ అమ్మవారికి నూతన వస్త్రాలు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించకున్నారు. ఆలయాల్లో భక్తులు కుంకుమ పూజలో పాల్గొన్నారు. రాజరాజేశ్వర స్వామి ని మహారాష్ట్ర రాష్ట్ర రవాణా సంస్థ కమిషనర్ వివేక్ భీమన్వార్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నా రు.

ఆకట్టుకున్న లంబోదర కల్చరల్ డాన్స్ ఫెస్టివల్..

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఆదివారం లంబోదర కల్చరల్ అకాడమీ ఆ ధ్వర్యంలో శ్రావణ మాస శివపాద నృత్యనీరాజనం 2025 సంగీత, నృత్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు గా ఇతర రాష్ట్రాల నుంచి నాట్య గురువులు, కళాకారులు, తల్లిదండ్రులు, బాలకళాకారులు హాజరయ్యారు. ఈ మహోత్సవానికి రాజన్న ఆలయ ఈవో రాధాబాయి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి కళాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు.

పలు విభాగాలను పర్యవేక్షించిన ఈవో..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని ప్రధాన విభాగాలను ఈవో రాధాబాయి ఆదివారం పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఈవో మెయిన్ టెంపుల్, ప్రసాద విక్రయ విభాగం, ప్రొటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం, బుకింగ్ కౌంటర్, ప్రచార శాఖ, భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో సమావేశంలో ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వామివారికి నివేదించే ప్రసాదం శుద్ధి, ప్రమాణాలపరంగా లోపం లేకుండా ఉండేలా చూడాలని సూచించారు. సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, టికెట్ కౌంటర్లలో జరిగే లావాదేవీలు, సమాచార కేంద్రాల్లో భక్తులకు అందే సేవలపై సమీక్ష జరిపారు. టికెట్ల జారీ విధానం సక్రమంగా కొనసాగాలని, ఉద్యోగులం తా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. భక్తులకు సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రసాద నాణ్యతలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలని ఉద్యోగులకు, సిబ్బందికి సూచించారు.

వైద్యానికి ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలో అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్ కోరుకుంట్ల వినోద్‌కుమార్ వైద్యఖర్చుల కోసం సమకూర్చిన రూ.19.5 వేల నగదును ఆదివారం స్థానిక నాయకులు అందజేశారు. వినోద్‌కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యాడని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబం కావడం వల్ల వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో దాతల సహాయంతో డబ్బులు పోగు చేశామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, దావీద్, సూర్యం, ప్రసాద్, చంద్రం, ఆగం, నారాయణ, రాజు, మధు, బాలు, భూషణం, రమేశ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

రుద్రంగి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని తమతో పాటు చదువుకున్న బాల్యస్నేహితుడి కుటుంబ సభ్యులకు 2002-2003 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్ అనే యువకుడు రుద్రంగిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడు. 20 రోజుల క్రితం గుండెపోటుతో భూమేష్ మృతిచెందాడు. మృతుడు భూమేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూమేష్‌ది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న పూర్వవిద్యార్థులు రూ.లక్ష ఆర్థిక సహాయం, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాసోజీ గణేష్, పులి రాజేష్, పుట్కపు సురేష్, సుడిగేపు పర్శరామ్, మీసాల మల్లేశం, గుగ్గిళ్ల తిరుపతి, రాజు, దేవయ్య, రమేష్ పాల్గొన్నారు.

15ఏళ్లకు కలుసుకున్న స్నేహితులు..

వీర్నపల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2008-09లో పదో తరగతి చదివిన స్నేహితులు 15 ఏళ్లకు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇందులో సుజాత, సరిత, జ్యోతి, స్రవంతి, రాజేశ్వరి, శిరిషా, లావణ్య, రజిత, రాధ, ప్రమోష, మౌనిక, తదితరులు ఉన్నారు.

మహా గర్జన సభను విజయవంతం చేయాలి

రుద్రంగి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల 13న నిర్వహించే పెన్షన్‌దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 2000 వేల పెన్షన్‌ను 4000 వేలు, వికలాంగులకు 4000 వేల నుంచి 6000 చేయాలని డిమాండ్ చేశారు. అధికసంఖ్యలో పెన్షనర్లు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్ నాయకులు నూరి ప్రభాకర్, ఖానాపూర్ లక్ష్మణ్, బిక్షపతి, శంకరయ్య, తర్రె లింగం దయ్యాల కమాలాకర్, రమేష్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

చందుర్తి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువును ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 18వ తేదీ వరకు పొడిగించినట్లు చందుర్తి మండలం ఎనగల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎడ్ల కృష్ణచైతన్య ఆదివారం తెలిపారు. చదువు మధ్యలో మానివేసినవారు, గృహిణులు, ఉన్నత చదువులు చదువుకోవాలనుకొనేవారు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటింటికి బీజేపీ కార్యక్రమం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆ పార్టీ నాయకులు ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 10వ బూత్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ముద్రించిన కర పత్రాలను ప్రజలకు అందజేస్తూ వివరించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, బుగ్గారెడ్డి, కిరణ్‌నాయక్, సత్యం రెడ్డి, రంజిత్‌కుమార్, పర్శరాంరెడ్డి, రాజిరెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత అయ్యప్పదీక్ష మండల కమిటీ..

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి ఎల్లారెడ్డిపేట మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మధు, ఉపాధ్యక్షులుగా భాస్కర్, రవిలు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, కన్వీనర్, ప్రచార కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగా దేవరాజు, చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, రవి, శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు, సలహాదారులుగా ఇంద్రారెడ్డి, చంద్రం, గోపాల్‌రెడ్డిలు వ్యవహరించనున్నారు. సమావేశంలో ఆ కమిటీ రాష్ట్ర గౌరవ సలహాదారుడు రాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు లక్ష్మీనారాయణ, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సామాజిక కార్యకర్త రమేశ్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తన స్వంత ఖర్చులను వెచ్చించి సమకూర్చిన మొక్కలను ఆదివారం పంపిణీ చేశారు. పూల, పండ్ల మొక్కలను అందజేయడం జరుగుతోందని అన్నారు. గ్రామాల్లో ప్రజలు మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు పాటు పడాలని అన్నారు. 500 మొక్కలు అందజేశానని రమేశ్ పేర్కొన్నారు.

ఆర్‌ఎంపీల సంఘం మండల అధ్యక్షుడిగా రాజు

ఇల్లంతకుంట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి) : ఆర్‌ఎంపీల సంఘం మండల అధ్యక్షుడిగా దుద్దెడ రాజు ఎన్నికయ్యాడు. మండలకేంద్రంలోని సంఘ భవనంలో ఆదివారం సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా జగ్గి రాజు, కోశాధికారిగా వెంకటస్వామిలు ఎన్నికలలో విజయం సాధించారు. కార్యక్రమంలో లింగంపల్లి మల్లయ్య, రేపాక కనుకయ్య, వొల్లాల రాజు, ఆంజనేయులు, కూనబోయిన కనుకయ్య, పల్లె లక్ష్మణ్, మల్లారెడ్డి, గరిగె లక్ష్మన్, మల్లయ్య, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సత్కరించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

ఇల్లంతకుంట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోమారంపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను బీజేపీ నాయకులు ప్రారంభించారు. కేంద్రహోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ సహకారంతో ఉపాధిహామీ పథకం కింద రూ 5లక్షలు మంజూరు కాగా ఆదివారం పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి రూ 1.30కోట్లు మంజూరు కాగా వివిధ గ్రామాలలో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు భూమల్ల అనీల్‌కుమార్, మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దుద్దెడ రాజు, పోరెడ్డి రఘుపతిరెడ్డి, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మేక శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి రక్షణ కరువు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం..



కమ్యూనిటీ భవనంలో చోరికి గురైన జాలీలు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం మున్సిపల్ పరిధిలోని ప్రజల అవసరాల కోసం వార్డు సమావేశాలు కార్యక్రమాల కోసం నిర్మించిన సుందరయ్యనగర్ కమ్యూనిటీ భవనం- 1(మహిళ)కు రక్షణ కరువైంది. లక్షల రూపాయాలను వెచ్చించి నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానిక వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. కమ్యూనిటీ భవనంలోని తలుపులు వెంటిలేషన్ కోసం ఏర్పాటు చేసిను ఇనుప జాలీలను, సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించ్చారు. కమ్యూనిటీ భవనం రక్షణకు తలుపులు, వెంటిలేషన్ జాలీలు లేకపోవడంతో రాత్రి అయిందంటే అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారుతోంది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు సుందరయ్యనగర్‌లో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నాటి వార్డు కౌన్సిలర్ కల్లూరి రేణుకరాజు కృషితో మున్సిపల్ నిధులు రూ.25లక్షలతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించారు. 2019 జూన్ 24న నాటి మంత్రి కే తారకరామారావు కమ్యూనిటీ భవనాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. స్థానిక వార్డు ప్రజలు సమావేశాలకు శుభకార్యాలయాలకు వివిధ అవసరాలకు ఉపాయోగించుకున్నారు. కాలం గడిచిన కొద్ది కమ్యూనిటీ భవనానికి రక్షణ కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో కమ్యూనిటీ భవనం మరుగున పడింది. కమ్యూనిటీ భవనం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి భూత్ బంగ్లాగా మారింది. సాయంత్రం అయిందంటే వార్డు ప్రజలు కమ్యూనిటీ భవనం వైపు వెళ్లడానికి జంకుతున్నారు. రాత్రులు అసాంఘీక కార్యకలాపాలు అడ్డాగా, పగలు మందు బాబులకు అడ్డాగా మరిందనే ఆరోపణలు ఉన్నాయి.

గత కౌన్సిలర్ కల్లూరి రాజు కమ్యూనిటీ భవనం వినియోగంలోకి తీసుకురావాలని పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు మెయింటనెన్స్ కోసం రూ.3లక్షలు మంజూరు చేసింది. మంజూరు చేసిన గ్రాంట్లతో పనులను నిర్వహించడంలో మున్సిపల్ అధికార్లు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ అధికారులు కమ్యునిటీ భవనంపై దృష్టి పెట్టాలని లక్షల రూపాయాలు వెచ్చించి నిర్మించిన భవనం అవసరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని కమ్యూనిటీ భవనంకు రక్షణ ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కమ్యూనిటీ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి..

- కల్లూరి రాజు, వార్డు మాజీ కౌన్సిలర్



లక్షలు వెచ్చించి నిర్మించిన కమ్యూనిటీ భవనం-1ని అధికారులు వినియోగంలోకి తీసుకురావాలి. గతంలో ఎంతో మంది పేదలకు కమ్యూనిటీ భవనం ఆశ్రయం ఇచ్చింది. మా హయాంలో కమ్యూనిటీ భవనం మరమ్మతులకు మున్సిపల్ నుంచి రూ. 3లక్షలు నిధులు మంజూరై టెండర్లు కూడా అయినా పనులు నిర్వహించడం లేదు. కమ్యూనిటీ భవనంను పునరుద్ధరించి ఉపయోగంలోకి తీసుకురావాలి.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది..

- కుల్ల శ్రీనివాస్, సుందరయ్యనగర్, సిరిసిల్ల



సిరిసిల్ల సుందరయ్యనగర్ కమ్యూనిటీ భవనం-1 అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మున్సిపల్ అధికారులు దృష్టి సారించడం లేదు. కమ్యూనిటీ భవనానికి రక్షణ కల్పించకపోవడం వల్లే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలి కమ్యూనిటీ భవనానికి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకురావాలి.

పదోన్నతులు.. ఉత్కంఠ..

(5వ పేజీ తరువాయి)

ప్రయోజనం పొందనున్నారు. 17మంది స్కూల్‌అసిస్టెంట్ నుంచి గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా, 87 మంది ఎస్‌జీటీలు పదోన్నతి పొందనున్నారు. ఇందుకోసం విద్యా శాఖ షెడ్యూల్ ప్రకటించింది. ఇప్ప టికే జిల్లాలోని ఖాళీల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. వీటిపై అభ్యంతరాలను ఉంటే వ్యక్తం చేయవచ్చు. 4,5 తేదీల్లో స్కూల్‌అసిస్టెంట్ సీనియారిటీ జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచుతారు. 1:3లో ఉపాధ్యాయులను ఎంపికచేసి సీనియార్టీ ప్రకారం ఒకరిని పదోన్నతి జాబితాలో చేరుస్తారు. 6వతేదీన స్కూల్‌అసిస్టెంట్స్‌కు జీహెచ్‌ఎంలుగా పదోన్నతులపై వెబ్‌ఆప్షన్లను స్వీకరిస్తారు. 7న పదోన్నతి పొందిన వారికి ఉత్తర్వులు జారీ చేస్తారు. 8,9వ తేదీల్లో పదోన్నతులు వచ్చిన గ్రేడ్-2 హెచ్‌ఎంల పేర్లను ప్రదర్శిస్తారు. తుది జాబితాను వెల్లడిస్తారు. ఎస్‌జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్ జాబితా తయారుచేసి పదోన్నతులు కల్పిస్తారు. 10వ తేదీన ఎస్‌జీటీలకు ఎడిట్ ఆప్షన్ ఇస్తారు. ఈనెల 11న జిల్లా కలెక్టర్ ఆదేశాల అనంతరం పదోన్నతి పొందిన టీచర్లకు ఉత్తర్వులను అందిస్తారు.

అందుబాటులోకి రాని 'పల్లె దవాఖాన'



సుద్దాలలో తాళం వేసి ఉన్న పల్లె దవాఖాన

కోనరావుపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు మండలంలో పలు గ్రామాల్లో పల్లె దవాఖానాలను నిర్మించింది. కానీ అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో పల్లె దవాఖానలు నిరుపయోగంగా మారాయి. కోనరావుపేట మండలంలో 8 సబ్ సెంటర్లు ఉండగా, అందులో నిమ్మపెల్లి, నిజామాబాద్, ధర్మారం లలో పాత భవనాలలోనే ఇప్పటికీ వైద్య సేవలు అందిస్తున్నారు. పల్లెల్లో ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేందుకు పల్లె దవాఖాన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులను కేటాయించింది. కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మామిడిపల్లి, వట్టిమల్ల, సుద్దాల గ్రామాలలో ఈ దవాఖానాల నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభించారు. ప్రస్తుతం కోనరావుపేట, మామిడిపల్లి పల్లె దవాఖానాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. వట్టిమల్ల, సుద్దాల, కొలనూర్ గ్రామాల్లో భవనాలు ప్రారంభించినప్పటికీ అమల్లోకి రాలేదు. దీంతో వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని ప్రారంభించిన పల్లె దవాఖా నల్లో వైద్యులను సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటు లోకి తెచ్చి వైద్య సేవలు అందించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పల్లెల్లో మెరుగైన వైద్యం అందించాలి

- పల్లం అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీ



పనులు పూర్తయిన పల్లె దవాఖానాలో డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి పల్లెల్లో మెరుగైన వైద్యం అందించాలి. పల్లె దవాఖానలు ప్రారంభించినప్పటికీ మూసివేసి ఉంచుతున్నారు. అధికారులు స్పందించి పల్లె దవాఖానాల్లో మెరుగైన వైద్యం అందించేలా చూడాలి.

వైద్యులను ఏర్పాటు చేయాలి..

- అవురం లత, మంగళపల్లి



ప్రారంభించిన పల్లె దవాఖానాలను అందుబాటులోకి తెచ్చి వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలి. పల్లె దవాఖానాలు అందుబాటులోకి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లె దవాఖానాలో వైద్యం అందించేలా చూడాలి.

ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై న్యాయపోరాటం

- బీఆర్‌ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయకులు

వేములవాడ టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్దగల నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పారదర్శకంగా జరగలేదని, కాంగ్రెస్ నాయకులకు, వారి బంధువులకు, మద్దతుదారులకు కేటాయించాలని దీనిపై న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నిర్మాణం సగంలో ఉండగా కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరైంది కాదని అన్నారు. నిరుపేద ప్రజలపై ప్రేమ అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తిచేసి ఇచ్చి ఉంటే మేము పూర్తిస్థాయిలో స్వాగతించేవాళ్లమన్నారు. ఇళ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంపిణీ జరగలేదని, రిజర్వేషన్ ఆధారంగా పట్టాల పంపిణీ జరగాల్సి ఉండేదని గుర్తు చేశారు. అధికారులు సైతం ఇళ్ల పంపిణీలో తప్పు చేశారని తప్పనిసరిగా దీనిపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉటుందని అన్నారు. ఒక్కో వార్డులో 60 నుంచి 70 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం వార్డుకు ఇందిరమ్మ కమిటీ ద్వారా ఐదుగురిని ఎంపిక చేయడం, మిగతా వారికి మొండి చెయ్యి చూపడం సరైంది కాదాని నిలదీశారు. ఈ సమావేశంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పార్టీ పట్టణ కార్యదర్శి కందుల క్రాంతికుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం నాయకులు వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్‌రెడ్డి, పోతు అనిల్, పర్వేజ్, రాకేష్, సాయి రఫీక్ దిలీప్ తదితరులుఉన్నారు.

కందికట్కూర్ ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

ఇల్లంతకుంట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు దాతలు ప్రింటర్‌ను వితరణ చేశారు. పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రూ 12వేల విలువైన ప్రింటర్‌ను బూర్ల లస్మవ్వ స్మారకార్థం శంకర్, సుజాతత్రిపాటి, నిక్షిత్‌లు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యం అమర్‌గౌడ్, న్యాత అశోక్, అనువోజు రాజులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీపై రాజకీయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి నిరుపేదలకు ఇళ్ల పంపిణీలో విఫలమైన మీరు.. అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తే ఎందుకు కండ్లు మండుతున్నాయని బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం కాంగ్రెస్ నాయకులు ఆదివారం సాయంత్ర విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణానికి చెందిన 144 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేసిన దాన్ని బీఆర్‌ఎస్ నేతలు కావాలని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. 144 మందికి మొదటి విడత, రెండో విడత 600 మందికి మిగిలిన వారికి మూడవ విడత ఇళ్ల పంపిణీ పత్రాలను అందజేస్తామని తెలిపారు. పట్టణంలోని ఇళ్లులేని 2వేల మందికి తప్పకుండా ఇళ్లను మంజూరుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో మీ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లను ఇచ్చివుంటే బాగుండేదని హితవు పలికారు. పార్టీలకు అతీతంగా నిన్నటి రోజున పట్టాలు అందజేశారని, నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఆడుగుజాగ లేని వారికి పట్టాలు పంపిణీ చేస్తే రాజకీయం చేస్తారా.. అని ప్రశ్నించారు. దళిత బంధు, బీసీ బంధు పేరుతో మీ ప్రభుత్వం దోచుకుంది ప్రజలందరికి తెలుసని అందుకే మీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతరం నియోజకవర్గం మొత్తం ప్రతి గ్రామాన్ని కలియ తిరుగుతూ అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తే కళ్లు మండి తమ ఉనికిని కాపాడుకునేందుకు బీఆర్‌ఎస్ నాయకులు పాకులాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ నాయకులు సాగరం వెంకటస్వామి, కూరగాయాల కొమురయ్య, బింగి మహేష్, తూము మధు, పుల్కం రాజు, ఇప్పపూల అజయ్, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, సిరిగిరి శ్రీకాంత్, వంగల శ్రీనివాస్, అక్కనపెల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

కోనరావుపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం పోలీసులు తనిఖీ చేపట్టి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల కాగితాలు కలిగి ఉండాలని, మైనర్లకు ద్విచక్ర వాహనం ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పేద ప్రజలకు వరం సీఎం సహాయ నిధి



చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

కోనరావుపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : పేద ప్రజలకు వరం సీఎం సహాయ నిధి అని కాంగ్రెస్ నాయకులు జక్రీగ వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి స్వాతికి రూ.57,500, మంతెన పద్మకు రూ. 27,500, అనుముల స్వరూపకు రూ.17వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలు ఖరీదైన వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం భరోసాగా ప్రభుత్వం సీఎం సహాయనిధిని అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె మంజుల, రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నాలుక వేణు, బూత్ అధ్యక్షుడు పారిపెల్లి శ్రీనివాసరెడ్డి, మంతెన రవి, పల్లం లింగయ్య, కుమ్మరి రవి, కుమ్మరి మల్లయ్య, కదిరి చిన్న గంగయ్య, కర్నాల గంగయ్య, కామిండ్ల రమేష్, బైరగోని రమేష్, చెరుకుపెల్లి మహిపాల్ రెడ్డి, బైరగోని కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

గంభీరావుపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, పథకాలను తుంగలో తొక్కిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. గడిచిన 20నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి, అభివృద్ధి పనులను గాలికి వదిలేసిందన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించడమే ప్రధాన లక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షుడు గంట అశోక్, పార్టీ ప్రధాన కార్యదర్శి విగ్నేష్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధులు కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు వాజిత్‌హుస్సేన్, పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి నాగరాజు, సీనియర్ నాయకులు రాజుగౌడ్, రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్, శ్రీనివాస్, నవీన్, రాజిరెడ్డి, బాలయ్య, ప్రశాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాల, పాఠశాలకు విరాళం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల ప్రాంతానికి చెందిన కుసుమ రామయ్య పెద్ద కుమారుడు మల్లేశం పుట్టి పెరిగిన ఊరుకు సహాయం చేయాలనుకున్నాడు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.1.50లక్షలు, వేములవాడ అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలకు రూ.1.50లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చేసి విరాళాలుగా కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందించారు. యూనియన్ బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వాటిపై వచ్చే వడ్డీతో కళాశాల, పాఠశాలలో ప్రతి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయంగా అందించాలని ఉపాధ్యాయులను మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఢిల్లీ సదస్సులో జిల్లా న్యాయవాది..

ఇల్లంతకుంట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి ఢిల్లీలో జరిగిన న్యాయవాద సదస్సులో పాల్గొన్నాడు. రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, దృక్పథం అనే అంశంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో నిర్వహించిన సదస్సులో తిరుపతి పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేశాడు.

మానేరుకు సందర్శకుల జాతర

తిమ్మాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): దిగువ మానేరు జలాశయానికి ఆదివారం సందర్శకులు భారీగా తరలివచ్చారు. ఆదివారం సెలవు రోజు కావడంతో డ్యాంలో విపరీతమైన రద్దీ నెలకొంది. డ్యాంకట్ట దిగి నీటి ప్రవాహం ఉన్న చోటుకు సందర్శకులు తమ వాహనాలతో తరలి వెళ్లారు. కొందరు యువకులు అందరి ముందు మద్యం సేవించడంతో కుటుంబ సమేతంగా వచ్చిన సందర్శకులు ఇబ్బందిపడ్డారు. రాత్రి పొద్దు పోయే వరకు సందర్శకులతో దిగువ మానేరు జలాశయం కిక్కిరిసి పోయింది. ఎల్‌ఎండీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, కానిస్టేబుల్ శ్రీనివాస్ సిబ్బంది చేరుకొని ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా, క్రమబద్ధీకరించి రాత్రి కావడంతో సందర్శకులను అక్కడి నుంచి పంపించి వేశారు.

వరద కాలువకు నీరు

గంగాధర, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి):గంగాధర మండల పరిధిలోని వరద కాలువకు నీరు విడుదల చేయడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంపుహౌస్‌లో ఒక మోటర్‌ను ప్రారంభించి వరద కాలువకు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపూర్ వరదకాలువపై నిర్మించిన గేట్లను మూసివేసి నీరును నిల్వ చేస్తున్నారు. అధికారులు నీరు విడుదల చేయడంతో కాలువలో నీటి మట్టం పెరిగింది. మండలంలోని నాగిరెడ్డిపూర్, బూరుగుపల్లి, కొండయ్యపల్లి, ర్యాలపల్లి గ్రామాల ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.